క్లుప్తంగా

విద్యార్థినులకు అభినందన



కరీమాబాద్: మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినులు పచ్చిమట్ల కావ్య, సిక్కొండ పూజితలు ప్రతిభ కనబరచగా వారిని మంగళవారం ప్రధానోపాధ్యాయుడు వై.నర్సింహరెడ్డి, పీఈటీ గోగు నారాయణలు అభినందించారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వారిద్దరు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 16 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొని రాణించిన నేపథ్యంలో వారిని అభినందించారు.

వేతనాలు పెంచాలని వినతి

కేయూ క్యాంపస్: విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లకు వేతనాలను పెంపుదల చేయాలని మంగళవారం కేయూకు వచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్లకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ విన్నవించారు. కాంట్రాక్టు ఉద్యోగులకు 30శాతం వేతనాలను పెంచిన విధంగానే కాంట్రాక్టు అధ్యాపకులకు పెంపుదల చేయాలని కోరారు. ఆయన వెంట కార్యదర్శి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

డీజీపీని కలిసిన భద్రకాళీ దేవస్థాన మాజీ ధర్మకర్త



రామన్నపేట : తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా పదవి బాధ్యతలు చేపట్టిన అంజనీ కుమార్‌ను మంగళవారం భద్రకాళీ దేవస్థాన మాజీ ధర్మకర్త తోనుపునూరి వీరన్న మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపారు.

ఇద్దరికి జైలు

కాజీపేట: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 18 మందిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, 16 మందికి మందికి రూ.27వేల జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి కె.విద్యాసాగర్ రావు తీర్పునిచ్చినట్లు ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు ఎస్సైలతో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మట్ట రాంబాబు, పిట్టల రాములుకు జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

నియామకం



హసన్‌పర్తి: బీఆర్ఎస్ 65వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సుబ్బయ్యపల్లికి చెందిన పుట్ట శంకర్ మంగళవారం ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రకటించారు. నియామకానికి సహకరించిన కార్పొరేటర్ దివ్యరాణి, శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, భూపాల్‌లకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా సంయుక్త కార్యదర్శిగా..



హన్మకొండ అర్బన్: జిల్లా రేషన్ డీలర్ల సంఘానికి నిర్వహించిన ఎన్నికల్లో హనుమకొండ మండలానికి చెందిన మహేశ్వరం గౌరీ శంకర్‌ను జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరీ శంకర్‌ను సంఘం జిల్లా ప్రతినిధులు, మండల ప్రతినిధులు, లోటస్ కాలనీ కమిటీ ప్రతినిధులు అభినందించారు. డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గౌరీ శంకర్ తెలిపారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: నగరంలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. సీకేఎం కాలేజీ, లక్ష్మి టౌన్‌షిప్, వీవర్స్ కాలనీ, దేశాయిపేట ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.

స్వామిరెడ్డి ఆశయాలను సాధిద్దాం



విద్యారణ్యపురి: టీయూటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత స్వామిరెడ్డి ఆశయాలను సాధించాలని ఆ ఉపాధ్యాయసంఘం బాధ్యులు అన్నారు. మంగళవారం స్వామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నూతనకంటి బాబు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దామెర భిక్షపతి, కార్యదర్శి కందగట్ల సురేష్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

చదువుల తల్లికి ఘననివాళి

- వాడవాడలా సావిత్రి బాయి జయంతి
- విద్యాసంస్థల్లో పలు కార్యక్రమాలు

చదువుల తల్లిగా పేరుపొందిన సావిత్రి బాయి పూలే జయంతి మంగళవారం వాడవాడలా.. విద్యాసంస్థల్లో, వివిధ సంఘాలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ప్రధానంగా స్త్రీవిద్య కోసం ఆమె చేసిన కృషిని గుర్తు చేసుకుని, ఆమెను యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పిలుపునిచ్చారు. విద్యావ్యవస్థలో మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



హన్మకొండ: సావిత్రి బాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వసంత, తదితరులు



కాజీపేట అర్బన్: నిట్‌లో..



మడికొండలో..



కాజీపేట: బాపూజీనగర్‌లో..



వరంగల్ అర్బన్: బల్దియా కార్యాలయంలో..



ఖిలా వరంగల్: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..



హన్మకొండ చౌరస్తా: బీసీ సంఘాల ఐక్యవేదిక..



హసన్‌పర్తి: సీపీఎం ఆధ్వర్యంలో..



న్యూశాయంపేట: సీపీఎం కార్యాలయంలో..



కాశిబుగ్గ: మాట్లాడుతున్న హెచ్ఎం రవికుమార్



కాజీపేట రూరల్: రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో..



ఖిలా వరంగల్: వసంతాపురం పాఠశాలలో..



కాకోజీ సెంటర్ : నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

శ్వేతార్కుడికి చిత్రన్నపూజ



పూజ జరుపుతున్న భక్తులు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్రీ శ్వేతార్కమూలగణపతి స్వామికి మంగళవారం రాత్రి 3,823 కిలోల పులిహోరతో చిత్రన్నపూజను నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకులు ఐనవోలు అనంతమల్లయ్యశర్మ సిద్దాంతి ఆధ్వర్యంలో శ్వేతార్కుడికి పంచామృత, పంచ వర్ణాభిషేకాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తీసుకొచ్చిన పులిహోరను పాత్రాశుద్ధి పుణ్యాహావచనం జరిపించి, మంగళవాయిద్యాల నడుమ దేవాలయం చుట్టు ప్రదక్షిణాలు చేయించారు. అనంతరం పులిహోరాను రాశిలా పోసి పొష్యలక్ష్మి, అన్నపూర్ణదేవతల ఆహ్వాన పూజలను జరిపించారు. పండితులు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణశర్మలు గణపతి హోమం జరిపించారు.

గ్రామాల్లో ఎమ్మెస్పీ జెండా ఎగురవేయాలి



మాట్లాడుతున్న కుమార్ మాదిగ

హసన్‌పర్తి: ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గ్రామగ్రామాన పార్టీ జెండాలు ఎగురవేయాలని మహాజన సోషలిస్ట్‌పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండల పరిషత్ సెమినార్ హాల్‌లో ఎమ్మెస్పీ హసన్‌పర్తి మండల ముఖ్యకార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించగా.. మంద కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కు రాజ్యాధికారం సిద్ధించాలంటే ఎమ్మెస్పీ జెండాను మోయాలని పిలుపునిచ్చారు. ఈనెల 11న కర్ణాటక రాష్ట్రం బెంగుళూర్‌లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీల సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెస్పీ మండల కో–ఆర్డినేటర్ రాజారపు బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సురేందర్, సూర్యం, వీరస్వామి, సురేందర్, తిరుపతి, తిరుపతి, శ్రీకాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



విద్యారణ్యపురి: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వినయ్‌భాస్కర్, తదితరులు



మడికొండ: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీత

విద్యారణ్యపురి: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం హనుమకొండలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అబ్దుల్లా, జిల్లా అధ్యక్షుడు సొల్లేటి లక్ష్మీనారాయణ, బాధ్యులు రాజమహేందర్, షరూఖ్ సాదత్‌అలీ, షౌకత్ అలీ, మంజాలాల్, సామ్రాట్, ఎండీ అజ్మల్, బత్తిని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూటీఎస్) రూపొందించిన నూతన సంవత్సరం డైరీని హనుమకొండలోని పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ కార్యాలయం వద్ద ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. అలాగే జీఓలతో కూడిన పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ రంగయ్యానాయుడు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జనరల్ సెక్రటరీ రాంబాబు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆట సదయ్య, జనరల్ సెక్రటరీ బోయిని రమేష్, రాష్ట్ర బాధ్యులు బీమనాధుని రవి, రూపిరెడ్డి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి

హన్మకొండ చౌరస్తా: దుకాణాల్లో పనిచేస్తున్న గుమస్తా కార్మికులకు కార్మిక చట్ట ప్రకారం కనీస వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆల్ షాప్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యాంసుందర్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీతను కోరారు. హనుమకొండలోని జేసీఎల్ కార్యాలయంలో మంగళవారం ఆల్‌షాప్స్ ఎంప్లాయీస్ యూనియన్ కార్మికుల సెలవు దినాలతో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జేసీఎల్ సునీత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూచన ఉపేందర్, ఈద శ్రీహరి, గోనే శ్యాం, గుండు సత్యనారాయణ, కుసుమ సత్యనారాయణ, వల్బదాసు రాజేశ్వర్, రొట్టె రాజు, ఆరేళ్ళ మహేష్, నల్ల వైకుంఠం పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మడికొండ: మడికొండ జెడ్పీహెచ్ఎస్‌లో కాజీపేట మండలం శాఖ పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్జేడీ సత్యనారాయణ, డీఈఓ అబ్దుల్ హై, మండల తిరుపతిరెడ్డి, పలీత శ్రీహరి, రవీందర్‌రెడ్డి, దేవిరెడ్డి, మాలకొండ రెడ్డి, విజయపాల్‌రెడ్డి, హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు రవళి ఎంపిక



కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న రవళి రాష్ట్ర స్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్ఎం కుంట రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 4నుంచి 6 వరకు ఖమ్మంలో జరిగే జూనియర్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొంటుందని తెలిపారు. రవళిని జిల్లా యువజన క్రీడల ఆధికారి ఇందిర, కోచ్‌లు అభినందించారు.

మార్కెట్‌లో మిర్చి ధరలు



వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం వండర్ హాట్ మిర్చి క్వింటా ధర రూ.39వేలు పలికినట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బి.వి.రాహుల్ తెలిపారు. యూఎస్–341 రకం రూ.26,500, తేజ రూ.20,100, తేజ(కోల్డ్ స్టోరేజీ) రూ.19వేలు, తాలు మిర్చి క్వింటా ధర రూ.11వేలు పలికిందని, 1,755 బస్తాల మిర్చి విక్రయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే పత్తి క్వింటా ధర రూ.7,975 పలికిందని, 2,237 బస్తాలు అమ్మకానికి వచ్చినట్లు తెలిపారు.

కిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్



జీవన్

హసన్‌పర్తి: కిట్స్ కళాశాల ఈఐఈ విభాగంలో అస్టిసెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న బత్తిని జీవన్ డాక్టరేట్ అందుకున్నారు. ‘పర్ఫార్మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ఫినైట్ బెస్ట్ డిజిటల్ వీఎల్‌సీఐ డీకోడర్స్, మల్టీ ప్లెక్సర్స్ అండ్ డెయిర్ అప్లికేషన్‌’ అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించారు. డాక్టర్ కె.శివాని పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, ఈఐఈ విభాగాధిపతి డాక్టర్ రఘురామ్, పీఆర్వో డాక్టర్ ప్రభాకరాచారిలు జీవన్‌ను అభినందించారు.

‘ఆరోపణలు సరికాదు..’

కాశిబుగ్గ: గుడి అభివృద్ధికి కృషి చేస్తున్న తమపై కొందరు గిట్టనివారు దుష్ప్రచారం చేస్తున్నారని కాశిబుగ్గ ఓసీటి రోడ్డులోని శ్రీ సీతారామాంజనేయ సహిత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి దాసరి రాజేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ భూములను కొందరు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా తాము అడ్డుకొని కోర్టులో పోరాడుతున్నట్లు వెల్లడించారు. అది నచ్చని వారు తమపై కరపత్రాల ద్వారా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని ఖండించారు. ఆలయ అభివృద్ధి కోసం తాము కష్టపడుతున్నామని ఇది అందరికి తెలుసుని పేర్కొన్నారు.

కలుషిత నీటి సరఫరా..



దెబ్బతిన్న పైప్‌లైన్

హసన్‌పర్తి: రెండో డివిజన్ వంగపహాడ్‌లో పైప్‌లైన్ ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ కొన్ని ప్రాంతాల్లో దెబ్బతిని, నీరు కలుషితమవుతున్నా.. పట్టించుకునేవారు లేరని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. పైప్‌లైన్ ధ్వంసమై నెల రోజులు గడుస్తున్న పట్టించుకోవడం లేదనే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయడం లేదా.. మరమ్మతు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరుగురి అరెస్ట్

కాజీపేట: 62వ డివిజన్ రహమత్‌నగర్ కాలనీలో ఓ ఇంట్లో రహస్యంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. కొంత మంది పేకాట ఆడుతున్నట్లుగా విశ్వసనీయంగా తెల్సుకున్న పోలీసులు మూడు వాహనాల్లో వచ్చి నిందితులను అదుపులోకి తీసుకుని టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తరలించారు. నిందితుల నుంచి సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలతో పాటు భారీగానే నగదు స్వాధీనం చేసుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు.

‘హక్కుల ఉల్లంఘన జరుగుతుంది’



నిరసన ప్రదర్శనలో సంఘం బాధ్యులు

వరంగల్ రూరల్: రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరుగుతుందని మానవ హక్కుల నేర నిరోధక సంఘం జాతీయ చైర్మన్ బోడ రాజేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయమార్కెట్ ప్రధాన గేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పరిపాలన కొనసాగడం లేదని ఆయన వాపోయారు. ప్రభుత్వాలు చట్ట ప్రకారం తమ కర్తవ్యాన్ని నిర్వహించడం లేదన్నారు. కార్యక్రమంలో దేవదానం, అబ్రహం, ఇమ్మానియల్ పాల్గొన్నారు.

శిక్షణ కళాశాల ప్రతిష్టను పెంచాలి



కేక్ కట్ చేస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ పూజ

ఖిలా వరంగల్: వరంగల్ పోలీస్ శిక్షణ కళాశాల ప్రతిష్టతను మరింతగా పెంచేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ సూచించారు. మంగళవారం ఖిలా వరంగల్ మండలం మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో డీఎస్పీ రమేష్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సరం వేడుకల్లో ఆమె కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూజ మాట్లాడారు. పోలీస్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని, ప్రాంగాణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని, మొక్కల పరిరక్షణలో శ్రద్ధ కనపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీలు భిక్షపతి, పాండునాయక్, ఏఓ ఫర్హానా, ఆర్ఐలు చంద్రశేఖర్, నవీన్, కాశీరామ్, సీఎల్ఐలు రవీందర్, రాజ్యలక్ష్మీ, రవికిరణ్, నవీన్, అశోక్, సత్యం, సీసీ రామాంజనేయ రెడ్డి, పీఆర్ఓ రామాచారి సిబ్బంది పాల్గొన్నారు.

‘చలో హైదరాబాద్’



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

నయీంనగర్ : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే 143) రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్లను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ పఠాన్‌చెరువులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించే టీయూడబ్ల్యూజే 143 మహాసభలకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ అధ్యక్షతన జరిగే మహాసభలు, ప్లీనరీని విజయవంతం చేసేలా వరంగల్ జర్నలిస్టులు పనిచేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి నాయకపు సుభాష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పోగాకుల అశోక్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెండు రవీందర్, గుల్లపెల్లి ఉమేందర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అంజనేయులు, రాజ్‌కుమార్, వేణుగోపాల్, నవీన్, అరుణ్, సతీష్, తిరుపతి, వేణు, రవీందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నకిలీ దేశభక్తుల చర్యలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న సంతోష్

మడికొండ: మతోన్మాద నకిలీ దేశభక్తుల చర్యలను సామాజిక మాధ్యమాల ద్వారా ఎండగట్టాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బాషబోయిన సంతోష్ అన్నారు. కాజీపేట మండలం మడికొండ శివారులోని రాజన్న బండ వద్ద మంగళవారం సోషల్ మీడియా మండల విస్తృత స్థాయి సమావేశం రాసమల్ల దీన అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సంతోష్ మాట్లాడారు. ప్రజల జీవన పరిణామ క్రమంలో సోషల్ మీడియా పాత్ర కీలకంగా ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలను సమాజ మార్పునకు ఉపయోగించాలని సూచించారు. నేటి అధునిక సమాజంలో సోషల్ మీడియా తీవ్రమైన ప్రభావాన్ని చూపెడుతుందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా యువత రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కేతిరి ఉపేందర్, సీపీఐ కమిటీ సభ్యులు లావణ్య, పూర్ణచందర్, రమేష్, అనిల్, రాజు, స్థానికులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యవర్గం



నూతన కార్యవర్గంతో బత్తుల రమేష్‌బాబు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్‌బాబు ప్రకటించారు. హనుమకొండ 5వ డివిజన్‌లోని కేయూ బైపాస్ రోడ్‌లోని బిందాస్ భవన్‌లో జిల్లా రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్‌బాబు హాజరు కాగా, ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా చెలగాని మోహన్, కోశాధికారిగా తోట సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సామల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా పోతరాజు రమేష్, చందుపట్ల రాజేందర్‌రెడ్డి, బత్తుల మహేష్, గడ్డం సర్వేషం, కొలిపాక రాజసాంబయ్య, నిర్మల బాయి, విజయ్‌పాల్, వెంకటేశ్వర్లు, సతీష్, ప్రేమ్ రావు, ఏలియా, శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, ప్రచార కార్యదర్శిగా వాణిరామరాజు, సహాయ కార్యదర్శులుగా మేకల తిరుపతి, రవీందర్‌గౌడ్, శోభారాణి, ప్రతాప్‌రెడ్డి, సతీష్, అశోక్, జయపాల్‌రెడ్డి, గౌరీశంకర్, దేవేందర్, సాంబశివుడు, నర్సయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కూరపాటి శ్రీనివాస్, రమాదేవీ, దనకార్, అరుణ, మల్లయ్య, సదయ్య, రాజ్‌కుమార్, కిష్టయ్య, కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్య, శ్రీనివాస్, నగేశం, శ్రీనివాస్, సురేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రవీందర్, సాంబరెడ్డి, సునీల్, ఉమాదేవీ, స్వరూప, స్రవంతి ఎన్నికైనట్లు తెలిపారు.